# ధ్రువపత్రాల పరిశీలనకు 471 మంది హాజరు



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశానికి అర్హత సాధించిన అభ్యర్థుల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన ఆదివారంతో ముగిసింది. నాలుగు రోజుల్లో మొత్తంగా 471మంది హాజరుకాగా.. 140మంది గైర్హాజరయ్యారు. జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో చివరిరోజు డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ పర్యవేక్షణలో ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 4 వరకు పరిశీలన జరిగింది. మొత్తం 148 మందికిగాను 103మంది హాజరుకాగా.. 45మంది హాజరుకాలేకపోయారు. పార్ట్‌టైం, ఫుల్‌టైం, ఇండస్ట్రీయల్ ఎగ్జిక్యూటివ్స్ కేటగిరీల్లో పీహెచ్‌డీ ప్రవేశం కోసం 998మంది దరఖాస్తు చేసుకోగా.. సెప్టెంబర్‌లో నిర్వహించిన పరీక్షల్లో 694మంది అర్హత సాధించిన విషయం తెలిసిందే. ఈ నెలాఖరులోగా ఇంటర్వ్యూలు కూడా పూర్తిచేస్తామని బాలునాయక్ చెప్పారు.